తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
గురువారం
03 ఏప్రిల్ 2025
పేజీలు : 8
Follow :



# సర్దార్ సర్వాయి పాపన్నను స్ఫూర్తిగా తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** సమాజంలోని అన్యాయాలపై ధైర్య సాహసాలతో వీరోచితంగా పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాహసాలు, మొఘల్ పాలకులతో చేసిన పోరాటాలు, పోరాటం ద్వారా సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి ఇప్పటికీ ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని తెలిపారు.నాటి రోజుల్లో సమాజంలోని అన్యాయాలను, అణచివేతను తొలగించి సమాజంలో అందరికి సమన్యాయం చేస్తానని ప్రజలలో నమ్మకం కల్పించేవారని, అలాంటి నమ్మకం ప్రజలలో సర్దార్ సర్వాయి పాపన్న కల్పించి రాజ్యంలను స్థాపించి సమ సమాజ స్థాపన కోసం కృషి చేసారని అన్నారు. మొఘల్ రాజైనా ఔరాంగజేబ్ కి వ్యతిరేకంగా సర్దార్ సర్వాయి పాపన్న విరోచితంగా పోరాడి ప్రజల మన్ననలు పొందారని తెలిపారు.ప్రతి ఒక్కరూ పది మందికి సహాయం చేయాలని, సమాజంలోని పేదరికం నిర్మూలించుటకై, సమాజంలో ప్రతి ఒక్కరికి సమానత్వం కల్పించుటకు, ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కల్పించాలని అన్నారు.ప్రస్తుత సమాజంలో పోటీ పడే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యను భోధించి ఉపాధి కల్పించే విధంగా కృషి చేయాలని తెలిపారు.జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ నాలుగు శతబ్దాల క్రితమే మొఘులులకు వ్యతిరేకంగా బహుజన సమాజం కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న అడుగు జాడల్లో నడవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో డిఆర్డిఓ పిడి వివి.అప్పారావు, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ నాయక్, సంక్షేమ అధికారులు శంకర్,లత, జగదీశ్వర్ రెడ్డి, కుల సంఘ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

# మెగా జాబ్ మేళా.. నిరుద్యోగ యువతీ యువకులకు ఒక గొప్ప అవకాశం

## మర్రిగూడ ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి




**మర్రిగూడ, ఏప్రిల్ 2 (జనంసాక్షి)** నల్లగొండ జిల్లా ఎస్పి శరత్చంద్ర పవార్ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ యువ తేజం కార్యక్రమంలో భాగంగా ఈనెల 5వ తారీఖున జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మెగా జాబ్ మేళా నిరుద్యోగ యువతీ యువకుల కోసం నిర్వహించ బడుతుందని మర్రిగూడ ఎస్ఐ మునగాల కృష్ణారెడ్డి ఒక ప్రకటన తెలిపారు, సందర్భంగా మాట్లాడుతూ జాబ్ మేళాలో నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని తమ యొక్క నైపుణ్యం ఆధారంగా ఉద్యోగాలు పొందాలని కోరారు. వందకు పైగా కంపెనీలు, 2500 వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించ నున్నాయి. జాబ్ లో సెలెక్ట్ అయిన వారందరికీ, ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే అపాయింట్మెంట్ లెటర్ మంచి శాలరీ ప్యాకేజ్ తో ప్రకటించ బడుతుంది. మర్రి గూడ పోలీస్ స్టేషన్ పరిధిలో 18 గ్రామపంచాయితీ లు, 22 హమ్లెట్స్ ప్రతి గ్రామపంచాయితీ నుండి కనీసం 10 మంది పైగా జాబ్ మేళాలో పాల్గొని అధిక సంఖ్యలో ఉద్యోగాలు పొందుతారని అని అన్నారు,యువత ఖాళీగా ఉంటూ చెడు ధోరణి వైపు వెళ్లకుండా మంచి భవిష్యత్తు ఏర్పాటు చేసుకొని ప్రతి ఒక్కరూ, వారి కుటుంబానికి సమాజానికి మేలు చేసేలా ఈ అవకాశం కలగజేస్తుందని ఎస్పై అన్నారు.

# గ్రామీణ క్రీడలు యువతకు ఐకమత్యానికి దోహదపడతాయి

**టేకులపల్లి, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** గ్రామీణ క్రీడలు యువతకు ఐకమత్యానికి దోహదపడతాయని, యువత క్రీడలతో పాటు చదువులో రాణించాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మండలంలోని మొక్కంపాడులో ఎం పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చివరి రోజు అయిన బుధవారం రోజున టోర్నమెంట్లో విజేతలైన క్రీడాకారులకు బహుమతులను ప్రయాణం చేశారు. టోర్నమెంట్ విజేత కేటి (కింగ్స్ )కొత్తతండ/ మొక్కంపాడు టీం లు ఫైనల్ లో తలపడగ, కొత్త తండ టీం విజయం సాధించింది. దాదాపు 40 టీంలు టోర్నమెంట్లో పాల్గొనగా ప్రథమ, ద్వితియ, తృతీయ బహు మతులు ప్రధానం చేశారు. ప్రథమ బహుమతి రు.1516/ కేటీ లైన్స్ కు ప్రధానం చేశారు. ద్వితీయ బహుమతి 1016/ మొక్కంపాడు తృతీయ బహుమతి 5016/ ప్రధానం చేశారు. క్రీడాకారులు, మండలంలోని ప్రముఖులు బహుమతుల ప్రధానోత్సవం లో పాల్గొని గెలుపుపొందిన టీమ్స్ కు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టీచర్ బానోత్ రవి, మొక్కంపాడు మాజీ ఉపసర్పంచ్ మాలోత్ రాందాస్, బోడు గ్రామపెద్దలు పోతుగంటి వీరభద్రం, యువజన నాయకులు చంద్రశేఖర్, అన్వేష్,సురేష్, రాజబాబు, నిర్వహకులు ఆర్కె దొర, బీజ్జా రవీందర్, సుభాస్, నరేష్, ప్రకాష్, రెబల్, ఎంకేపి యూత్ పాల్గొన్నారు.



# దరఖాస్తుదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

## మహిళా సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలి

## ఎంపీఓ మృతికి సంతాపం..

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు, డిపిఎంలు, ఏపీవోలు, అధికారులతో రాజీవ్ యువ వికాస పథకం అమలు,పెన్షన్స్, సెర్ఫ్ ,ఇందిరమ్మ ఇల్లు ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సోలార్ విలేజ్ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా ఎంపీఓ తార శ్రీనివాసరావు అకాల మరణం పట్ల కలెక్టర్ ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు ప్రభుత్వం తరపున పూర్తి సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం ద్వారా జిల్లాలో నిరుద్యోగులైన యువత కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించి అందరికీ తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలన్నారు.దరఖాస్తుదారులకు సలహాలు సూచనల కొరకు సిబ్బందిని నియమించాలని సూచించారు.జిల్లాలో 4549 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయడం జరిగిందని ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అర్హత ఉన్నవారికి మంజూరి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జరిగిన పనుల వివరాలు, మిగిలిన నిధులను నివేదిక ద్వారా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.5 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామాలలో సోలార్ విద్యుత్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్కూల్ యూనిఫామ్స్ జాగ్రత్తగా కుట్టాలన్నారు.మహిళా సంఘాలకు మాస్టర్ ట్రైనిస్ ద్వారా ఎంబ్రాయిడరీ, నూతన స్టిచ్చింగ్ విధానాలు నేర్పించాలన్నారు. మహిళ సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 700 కోట్లు రుణాలను అందించడం జరిగిందని తెలిపారు.మహిళా సంఘాలకు కొనుగోలు కేంద్రాలు ఎక్కువగా ఏర్పాటు చేసి, అన్ని కొనుగోలు కేంద్రాలలో రిజిస్టర్లు పెట్టి రైతుల వివరాలు నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు,డిఆర్డిఏ పిడి అప్పారావు,ఎంపీడీవోలు డిపిఎంలు, ఐపీఎంలు,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలన కాదు నయవంచక పాలన

## గుర్రంపోడు మండలం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



**గుర్రంపోడు: ఏప్రిల్ 02 (జనంసాక్షి)**
మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 మాసాలుఅయింది.మాది ప్రజా పాలన అంటూ రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంది కానీ ఇది ప్రజాపాలన కాదునయవంచక పాలన, ప్రజా వ్యతిరేక పాలన, మోసపూరిత పాలన, అసమర్థ పాలన, అవివేకుల పాలన గత శాసనసభ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా ప్రభుత్వం పూర్తిగా అమలు చేసిన దాఖలాలు లేవు గత ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను 420 హామీలను అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఇప్పటివరకు ఒకటి అర, 420 గ్యారంటీలను అమలు చేసిన దాఖలాలు లేవుమహిళలకు ఫ్రీ బస్సు మినహా ఏ ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయడం లేదునిన్న బడ్జెట్ సమావేశాల్లో శాసనమండలిలో మా ఎమ్మెల్సీ సభ్యురాలు కవితక్క మహిళలకు తులం బంగారం ఇస్తామన్నారు. మహాలక్ష్మి పథకం కింద 2500 ఇస్తామని హామీ ఇచ్చారు.అవి ఎప్పటినుంచి రాష్ట్రంలో అమలు చేస్తారని అడిగితే లేదు, కాదు అమలు చేయలేమని శాసనసభ వేదికగా మంత్రులు సమాధానం చెప్పారు అంటే ఇది నయవంచక ప్రభుత్వం అని, మోసపూరిత ప్రభుత్వం అని చెప్పక తప్పడం లేదుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలన అనుభవం లేదు, ఏడాదిన్నర అయినా ఆయనకు రాష్ట్రాన్ని పరిపాలించడం రావడం లేదు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతి రావు, బిఆర్ఎస్ నాయకులు మేకల వెంకట్ రెడ్డి, యూనిఫాముల రామారావు, మేడి లింగయ్య, వనమాల మహేందర్, కామర్ల రాములు, నగేష్, వెంకన్న, సురేందర్, వెలుగు శంకర్, దోతి గణేష్, బాలరాజు, చంటి, గిరి, , సిరాజ్, గిరి, బాషా, రామారావు, నాగేశ్వర్ రావు, చంద్రయ్య, జహీర్, సైదిరెడ్డి, సైదులు, నరేష్, కర్ణాకర్, వెంకన్న, నాగరాజు, యాదయ్య, చిరంజీవి గుర్రంపోడ్ మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

## గిరిజన సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంగోత్ మోహన్ నాయక్



**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 2 జనంసాక్షి :**
దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు మంత్రి పదవి కేటాయించాలని దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అంగోత్ మోహన్ నాయక్ అన్నారు. ఎమ్మెల్యే గా రెండుసార్లు, జడ్పీ చైర్మన్ గా పని చేసిన అపార అనుభవం ఉన్న ఎమ్మెల్యే బాలు నాయక్ కు జరగబోయే మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించాలని కోరారు. గత 40 సంవత్సరాల నుండి దేవరకొండ నియోజకవర్గానికి మంత్రి పదవి దక్కలేదని ఈసారైనా ఎమ్మెల్యే బాలు నాయక్ కు మంత్రి పదవి కేటాయించాలి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవరకొండ నియోజకవర్గ ప్రజల చిరకాల కోరికను తీర్చాలన్నారు. ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రజల మనిషని ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా బాలన్న అంటే నేనున్నా అనే మంచి మనసున్న నాయకుడు అని కొనియాడారు మంత్రివర్గ విస్తరణలో ఎమ్మెల్యే బాలు నాయక్ కు స్థానం కల్పించాలన్నారు. దేవరకొండ నియోజకవర్గ చుట్టుపక్కల ఉన్న గిరిజన తండాలు దేవరకొండ పర్యాటక కేంద్రంప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే బాలు నాయక్ కు మంత్రి పదవి ద్వారానే సాధ్యమన్నారు. ఈ ప్రాంతంలోని పెండింగ్ ప్రాజెక్టులైన ఎస్ఎల్బీసీ పూర్తి అయ్యి ఈ ప్రాంతం సస్య శ్యామలం కావాలంటే మంత్రి పదవి కేటాయించడం ద్వారానే సాధ్యమవుతుందన్నారు ఎమ్మెల్యే బాలు నాయక్ కు మంత్రి పదవి ఇస్తే ఈ ప్రాంతం ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటుందని తెలిపారు.



# హెచ్‌సియు భూముల అమ్మకాలు ఆపాలి

## బుర్ర శ్రీనివాస్.. సిపిఎం మండల కార్యదర్శి

**తుంగతుర్తి ఏప్రిల్ 2 (జనంసాక్షి)**
హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ లోని 400 ఎకరాల భూముల అమ్మకాలను ఆపాలని సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూముల అమ్మకాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ కి సంబంధించిన భూములను అమ్మడం సరికాదన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేయాలని లేకుంటే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పల్లా సుదర్శన్ ముత్తయ్య వెంకన్న సోమయ్య యాదగిరి గడ్డం ఎల్లయ్య లింగయ్య వెంకులు పుల్లయ్య సుసుశీల చంద్రు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి భగవద్గీత పోటీలలో పసుమర్తి శిల్ప కు బంగారు పతకం



**చంద్రుగొండ, ఏప్రిల్ 2 (జనం సాక్షి):**
జాతీయస్థాయి భగవద్గీత ఆన్లైన్ కంఠస్థ పోటీల్లో చంద్రుగొండ గ్రామవాసి పసుమర్తి శిల్ప ప్రతిభ కనబరిచి బంగారు పథకాన్ని సాధించింది. గత నెల 11న కర్ణాటక రాష్ట్రం మైసూర్ గణపతి సత్యానంద స్వామి దత్త పీఠం నిర్వహించిన పోటీల్లో పసుమర్తి శిల్పా 18 అధ్యాయాలు 700 శ్లోకాలను అలవోకగా కంఠస్థం చేసి అక్కడికి వచ్చిన జడ్జీలను ఆకట్టుకుని బంగారు పథకానికి ఎంపికయ్యారు. బుధవారం నాడు హైదరాబాదులో గణపతి సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆర్టీసీఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్

**కల్లూరు మార్చి 02(జనం సాక్షి)**
ఇటీవల జరిగిన ఆర్టీసీ బస్సురోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సత్తుపల్లి ఆర్టీసీ డిపో కు చెందిన కండక్టర్ వి ఎస్ ఆర్ ప్రసాద్ కుటుంబాన్ని ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్, సత్తుపల్లిడిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు కీర్తిశేషులు ఆర్టీసీ కండక్టర్ వి ఎస్ ఆర్ ప్రసాద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. మృతుని కుమారుని ధైర్యం చెప్పి మంచిగా చదువుకోవాలని సూచించారు. మృతుని కుటుంబాన్ని ఆర్టీసీ సంస్థ వరంగా అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.పరామర్శించిన వారిలో ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరాంతో పాటు సత్తుపల్లి డిపో మేనేజర్ యూ రాజ్యలక్ష్మి ఖమ్మం డిపో మేనేజర్ దినేష్ కుమార్, విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కల్లూరు కంట్రోలర్ వెంగళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మొరంపల్లి బంజర సంత 33 లక్షల 50 వేలు



**బూర్గంపహాడ్ ఏప్రిల్ 02 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలో మొరంపల్లి బంజర వారాంతపు సంత వేలంపాట సంత 33 లక్షల 50 వేల రూపాయలకు భాను రవీందర్ దక్కించుకున్నారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి శంకర్ అధ్యక్షతన వేలంపాటను నిర్వహించారు. డి ఎల్ పి సుధీర్ ఆధ్వర్యంలో 2025 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వారాంతపు సంత వేలం 33 లక్షల 50 వేల రూపాయలకు బానోత్ రవీందర్ దక్కించుకున్నారు. తొలుత ఈ వేలం పాట గత నెల 28వ తేదీన నిర్వహించగా సర్కారు పాట 35 లక్షలు ప్రారంభం చేయగా డిపాజిట్ దారులు ఎవరు ఆసక్తి చూపకపోవడంతో కొంత గందరగోళం మధ్యన పాటను వాయిదా వేశారు. మరల బుధవారం నిర్వహించిన వేలంలో డిపాజిట్ దారులు ప్రభుత్వం ద్వారా తగ్గించడంతో వేలంపాటలో పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి భవాని, గుమస్తా రాజేష్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం పేదలకు వరం

## సన్న బియ్యం పక్కదోవ పడితే కఠిన చర్యలు

## సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి, ఏప్రిల్ 2 (జనంసాక్షి):**
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం పేదలకు వరం లాంటిదని, ఈ సన్నబియ్యాన్ని తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం టేకులపల్లి మండలంలోని కోయగూడెం గ్రామంలో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సన్న బియ్యం అందించాలని దృక్పథంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పథకాన్ని ప్రవేశపెట్టి అందించడం అభినందనీయమని అన్నారు. పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న సన్నబియాన్ని పక్కదో పడితే రేషన్ డీలర్ పై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగభవాని, ఎంపీడీవో రవీంద్రరావు, ఎంపీ ఓ గణేష్ గాంధీ, జిసిసి మేనేజర్ నరసింహారావు, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఊకే శేఖర్ రావు, కోయగూడెం మాజీ సర్పంచ్ పూనెం ఉమా సురేందర్,కాంగ్రెస్ నాయకులు ఈది గణేష్ యాదవ్,బోడ మంగిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా...సి.ఐ శ్రీను నాయక్



**నాగార్జునసాగర్, ఏప్రిల్ 02 (జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు నాగార్జునసాగర్ సి.ఐ శ్రీను నాయక్ తెలిపారు.నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువ తేజం కార్యక్రమంలో భాగంగా ఈనెల 5వ తారీకు శనివారం ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ కంపెనీల ద్వారా నిరుద్యోగ యువతీ, యువకులకు మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో పేర్కొన్నట్లు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ.. 1. పదవ తరగతి/ ఇంటర్/డిప్లమా/ఫార్మసీ/డిగ్రీ/ ఇంజనీరింగ్/పీజీ స్థాయి విద్యార్థులు వయస్సు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలు లోపు వారు మీ యొక్క వివరాలను పోలీస్ స్టేషన్లో వెంటనే నమోదు చేసుకోవాలని తెలిపారు. 2. ఇట్టి జాబ్ మేళా లో వందకు పైగా కంపెనీలు, 2500 వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయి. 3. జాబ్ లో సెలెక్ట్ అయిన వారందరికీ వారి అర్హతలను బట్టి కనీస జీతం 13000/- రూపాయలు ఇవ్వబడును..కావున ఈ యొక్క అద్భుత అవకాశం నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రయాణికులకు ఓఆర్ఎస్ పంపిణీ చేసిన రీజినల్ మేనేజర్ సరిరామ్

**కల్లూరు ఏప్రిల్ 02 (జనంసాక్షి)**
వేసవిలో ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బంది వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు కల్లూరు నూతన బస్టాండులో కల్లూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నవ్య కాంత్ ఆధ్వర్యంలో ఓ ఆర్ ఎస్ పాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారంఏర్పాటు చేశారు. బుధవారంకల్లూరు వచ్చిన ఆర్టీసీ జిల్లా రీజనల్ మేనేజర్ సరిరామ్ , సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి,తో కలసి నూతన బస్టాండ్ ప్రాంగణాన్ని సందర్శించి ప్రయాణికులకు , ఆర్టీసీ సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీని ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి సంవత్సరం వేసవికాలంలో మూడు నెలల పాటు దాతల సహకారంతో మజ్జిగ ,చల్లని మినరల్ వాటర్, ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ చేపట్టడం అభినందనీయమని అన్నారు. అదేవిధంగా ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు వడ దెబ్బకు గురికాకుండా బస్టాండులో నిత్యం అందుబాటులో ఉండే మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, చల్లని మంచి నీటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ నవ్య కాంత్ మాట్లాడుతూ కల్లూరు బస్టాండ్ నందు గత సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంటాయని ప్రతి ఒక్కరూ వీటిని ఉపయోగించుకొని వేసవిలో వడదెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి , ఖమ్మం డిపో మేనేజర్ దినేష్ కుమార్, విలేజ్ బస్సు ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కంట్రోలర్స్ యంగల.వెంకటేశ్వర్లు, గోపాలస్వామి, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.





## బిసి కుల జనగణన పై అలుపెరగని పోరాటం

### బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్

**సంస్థాన్ నారాయణపురం. ఏప్రిల్ 2 (జనంసాక్షి)**
తెలంగాణ బీసీ సంఘాల ఆధ్వర్యంలో జాజుల శీనన్న నాయకత్వంలో ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం బీసీలకు విద్యా,ఉద్యోగ స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పిస్తూ శాసనసభలో తీర్మానం చేసి ఆమోదించి కేంద్రానికి పంపి కేంద్ర ప్రభుత్వ తీర్మానం ఆమోదించాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీల పోరుగర్జన మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ మాట్లాడతు కేంద్ర ప్రభుత్వం 2025లో దేశవ్యాప్తంగా జనగణనతో పాటే %ాదీజ% కులగణన నిర్వహించి, వెనుకబడిన తరగతులకు చెందిన %ాదీజ%ల జనాభా దామాషా మేరకు విద్యా,ఉద్యోగ,ఆర్థిక,రాజకీయ రంగాల్లో సమానవాటా ఇవ్వాలి చట్టసభలలో రిజర్వేషన్ లు కల్పించాలి... బీసీ మహిళకు సబ్ కోటానిస్తూ మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు, బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి విజయ్, లక్ష్మణ్ యాదవ్ , బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గం వీరమళ్ళ కార్తిక్ గౌడ్ , బండి గారి వెంకట్ , అంతటి రాజు, అనిల్, మధు, సాయి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాలను ఉపయోగించుకోవాలి

### మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 2 జనంసాక్షి :**
కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని బస్ స్టాండ్, అంబేద్కర్ చౌరస్తా వద్ద రెండు చలివేంద్ర కేంద్రాలను బుధవారం మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ఆర్టీసీ డిఎం రమేష్ బాబుతో కలిసి చలివేంద్ర కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రయాణికుల సామాన్య ప్రజల బాటసారుల దాహార్తిని తీర్చడం కొరకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు వాటర్ బాటిల్స్, శీతల పానీయాల లాంటి అనవసర ఖర్చులు చేయకుండా పరిశుభ్రమైన స్వచ్ఛమైన చలివేంద్ర మంచినీళ్లను ఉపయోగించుకోవాలని సూచించారు. వారివెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్, ఇస్లావత్ సురేష్ నాయక్, కందుల వెంకట్ రెడ్డి, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## జమిలి ఎన్నికల తోటే దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టం

### మల్లెపాక సాయిబాబా.. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి

**తుంగతుర్తి ఏప్రిల్ 2 (జనంసాక్షి)**
జెమిని ఎన్నికల తోటే దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టమవుతుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు బుధవారం మండల పరిధిలోని బండ రామారం గ్రామంలో ఒకే దేశం-ఒకే ఎన్నిక విధానాన్ని అమలు చేసేందుకు ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా విస్తృతం ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లో వేరువేరుగా ఎన్నికల నిర్వహించడం వల్ల ఆర్థిక ఇబ్బందులతో పాటు అనేక సమస్యలు ఎదురవుతాయని అన్నారు. దేశంలో ఎప్పుడూ ఏదో ఒకచోట ఎన్నికల కారణంగా ప్రభుత్వాలు అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించకుండా ఎన్నికలపై మాత్రమే దృష్టి పెట్టడంతో అభివృద్ధి కుంటుపడుతుందని అభివృద్ధి చెందిన అనేక దేశాలలో జమిలీ ఎన్నికలు ఉన్నాయని వన్ నేషన్ మన ఎలక్షన్ తో సమయం ధనం వనరుల దుర్వినియోగం వృధా తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల కోఆర్డినేటర్ సత్యనారాయణ బండ రామారమ్ మాజి సర్పంచ్ గడ్డం ఉప్పలయ్య కత్తుల నరేష్ పూసపల్లి శ్రీనివాస్ బొంకురి నవీన్ లింగస్వామి రమేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నామకరణం చేయాలి

### సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలి

తుంగతుర్తి ఏప్రిల్ 2 (జనం సాక్షి)
బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆనాడు వేధించిన వారిపై పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయమని మండల గౌడ సంఘం అధ్యక్షులు తునికి సాయిలు గౌడ్, గౌడ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని 365 జాతీయ దారి పక్కన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని జనగాం జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలని ట్యాంక్ బండి పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు తునికి సాయిలు గౌడ్, గౌడ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పులుసు వెంకటనారాయణ గౌడ్, గుండగాని అంజయ్య గౌడ్, గడ్డం ఉప్పలయ్య గౌడ్, పులిపంపుల సైదులు గౌడ్, తొట్ల సుధాకర్ గౌడ్, కొల్లు చిన్ని గౌడ్, పొదిల శ్రీరాములు గౌడ్, కునియాత్ నవీన్ కుమార్, గుండ్ల సత్యనారాయణ గౌడ్, చిర్ర నరేష్ గౌడ్, తునికి శ్రీనివాస్ గౌడ్, పాలకుర్తి వీరయ్య గౌడ్, తాడూరి సైదులు గౌడ్, గోపగాని వెంకన్న గౌడ్, పొడేటి రావణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మనపల్లి లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



టేకులపల్లి, ఏప్రిల్ 2 (జనంసాక్షి): గౌడ కులస్తుల ఆరాధ్య దైవం బొమ్మనపల్లి గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాలలు వేసి వర్ధంతిని టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బొమ్మనపల్లి గౌడ కుల సంఘం అధ్యక్షులు బుర్ర ధర్మయ్య గౌడ్, గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు, కులస్తులు పాల్గొన్నారు.

# పని ప్రదేశాలలో కనీస వసతులు కల్పించాలి..

**నిత్యావసరాల ధరలు 11శాతం పెరిగితే,**

**ఉపాధి కూలీల వేతన పెంపు 7 రూపాయలా..**

**పని దినాలను 200 రోజులకు పెంచాలి**

**ఉపాధి కూలీలకు ఏడు రూపాయల కూలి పెంచడం దుర్మార్గం**

**పిట్టల చంద్రయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు**



మోత్కూర్ ఏప్రిల్ 3/2025 (జనంసాక్షి): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిత్యావసరాల ధరలను 11 శాతం పెంచి, ఎంపీలు తమ జీతభత్యాలు మూడవ వంతులు పెంచుకొని, ఉపాధికూలీలకు కనీస కూలి ఏడు రూపాయలు మాత్రమే పెంచడం గ్రామీణ పేదలను అన్యాయం చేయడమే అవుతుందని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పిట్టల చంద్రయ్య అన్నారు. ఆయన మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో ఉపాధి పనిప్రదేశంలో కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిత్యావసర సరుకుల ధరలు 11 శాతం పెంచి, గ్రామీణ వ్యవసాయ ఉపాధి కూలీలకు ఏడు రూపాయల కూలి పెంచడం దుర్మార్గమని అన్నారు. పార్లమెంట్ సభ్యులకు ప్రస్తుతం ఉన్న వేతనంలో మూడో వంతు వేతనాన్ని అదనంగా పెంచుకున్నట్లు గానే, ఉపాధి కూలీలకు కూడ వేతనాన్ని సవరించి మూడురేట్లు పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కేరళ లోని వామపక్ష ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు అమలు చేస్తున్నట్లుగా రోజు కూలి ఎనిమిది వందల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేసారు. పనిప్రదేశాలలో కనీస వసతులైన మంచినీరు, టెంటు, మెడికల్ కిట్టు అందుబాటులో ఉంచాలని కోరారు. తక్షణమే కేంద్ర గ్రామీణ మంత్రిత్వ శాఖ పునరాలోచన చేసి, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం ఎనిమిది వందల రూపాయలకు పెంచాలని, పని దినాలను 200 రోజులకు పెంచి పట్టణ ప్రాంతాలకు కూడ పనిని వర్తింప చెయ్యాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పిట్టల ముత్తయ్య,అంతటి బక్కులు, పబ్బు అంతయ్య, బోడిగే బుజ్జమ్మ, ముక్కిడి చంద్రకళ, బండి లక్ష్మమ్మ, ఎల్లమ్మ, రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రంను ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని అంజలీ స్కూల్ ఎదురుగా నిర్మల హాస్పిటల్ సమీపంలో సట్టు లక్ష్మీ జ్ఞాపకార్థం నేచర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సట్టు నాగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలన్నారు.నేచర్ పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు.అనంతరం నేచర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సట్టు నాగయ్య మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గత పది సంవత్సరాలుగా వేసవిలో చలివేంద్రంను ఏర్పాటు చేసి బాటసారుల దాహార్తిని తీరుస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు తలమల్ల హసేన్, మట్టపల్లి సైదులు, వీరయ్య, మహేశ్వరి,చరణ్, మహేష్,జీవన్ ప్రసాద్,హరి ప్రసాద్, దయారత్నం, దేవయ్య, పురుషోత్తం, సైదమ్మ, పద్మ, శంకర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ..



కనగల్లు ఏప్రిల్ 2 (జనంసాక్షి): రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆన్లైన్ చేసిన వెంటనే దరఖాస్తు జిరాక్స్ పత్రాలను ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని ఎంపీడీవో సిటి జయరాం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 5 వరకు ఉన్న ముగింపు తేదీని ఈనెల 14 వరకు పొడిగించినట్లు తెలియ జేశారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వి నియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరిండెంట్ ఆండాలు, సీనియర్ అసిస్టెంట్ రాములు, జూనియర్ అసిస్టెంట్ గోవర్ధన బాయ్, సి ఓ కందుల వెంకన్న, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులపై పోలీసుల నిర్బంధాన్ని ఖండిస్తున్నాం

**యూనివర్సిటీ భూములను ప్రభుత్వం కార్పొరేట్లకు ధారదత్తం చేసే అనాలోచితమైన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి**



భువనగిరి, ఏప్రిల్ 02(జనంసాక్షి): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం కార్పొరేట్లకు ధారదత్తం చేసే అనాలోచితమైనా నిర్ణయాన్ని వెనుక తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ, బట్టుపల్లి అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలోని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులపై పోలీసుల నిర్బంధాన్ని ఖండిస్తున్నామని అన్నారు. బుధవారం నాడు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ కేంద్రంలోని జగ్జీవన్ రామ్ చౌరస్తా లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని, రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్బంధం, అక్రమ అరెస్టులను ఖండిస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం హెచ్.సీ.యూ లో భూముల వేలాన్ని ఆపాలని, ఓయూలో అప్రాజాస్వామిక సర్క్యులర్ ను ఉపసంహరించుకోవాలని కోరారు. యూనివర్సిటీ భూములు భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. ఆ భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించి యూనివర్సిటీ మూలాలను దెబ్బతీయవద్దని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలతో పాటు అసెంబ్లీ సాక్షిగా చెప్పిన ఏడో గ్యారంటీ అయినా ప్రజాస్వామ్యం కూని అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా చేస్తున్న పోరాటాన్ని పోలీసులను ఉపయోగించి ఎందుకు నిర్బంధిస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యూనివర్సిటీ భూములను, అడవులను బుల్డోజర్లను పంపి చదును చేస్తుంటే అక్కడ ఉన్న పక్షులకు, జంతువులకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వెలిబుచ్చారు. పర్యావరణానికి నష్టం కలిగించే చర్యలకు ప్రభుత్వం పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సెంట్రల్ యూనివర్సిటీ చెందిన 400 ఎకరాల భూమి వేలం ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని, అక్కడ విధించిన 144 సెక్షన్ ను, విద్యార్థులపై నమోదు చేసిన అక్రమ కేసులను రద్దు చేయాలని నర్సింహ, అనురాధ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గడ్డం వెంకటేష్, సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండమడుగు నాగమణి, పట్టణ కమిటీ సభ్యులు బర్ల వెంకటేష్, వల్దాస్ అంజయ్య, మండల కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, అనాజిపురం శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్, నందనం శాఖ కార్యదర్శి కొల్లూరి సిద్దిరాజు, సిపిఎం నాయకులు బొడ్డు కిషన్, ఈర్ల రాహుల్, నేహాల్, శానగొండ రాము, బందారు శ్రావణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## సర్వాయి పాపన్న జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం

**తీగల గిరిధర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్**

తుంగతుర్తి ఏప్రిల్ 2 (జనంసాక్షి) సర్దార్ సర్వాయి పాపన్న జీవితము ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం అని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బహుజన సామాజిక న్యాయం కోసం కృషి చేసిన వ్యక్తి అని అన్నారు దళిత బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన గొప్ప మహనీయుడని అన్నారు ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్ద బోయిన అజయ్ కుమార్, దాసరి శ్రీను, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండారాజు, నూతనకల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ యాదవ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్, వైస్ ప్రెసిడెంట్ మాచర్ల అనిల్, మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి అబ్దుల్, కటకం వెంకటేశ్వర్లు, వంశీ యాదవ్, కటకం సూరయ్య, బొంకూరి నాగయ్య, ఎండి సిద్దిక్, బొంకూరి రంజిత్, మంగళపల్లి నాగరాజు, కొండ పరశురాం, కొమ్ము జనార్దన్, మరికంటిఅశోక్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతుంది

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**అడవిదేవులపల్లి (ఏప్రిల్ 02) (జనంసాక్షి) :** సన్న బియ్యం పథకం పేదవారీ గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలనే సంకల్పంతో ప్రారంభించడం జరిగిందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం పంపిణీలో భాగంగా బుధవారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ధనిక అనే తేడా లేకుండా ఉండాలననే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం పథకాన్ని ప్రవేశపెట్టిందని వివరించారు. గత పది సంవత్సరాల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ,మా ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులో పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. కొత్త రేషన్ కార్డు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, రైతు బంధు, రైతు భరోసా, ఉచిత గ్యాస్ సిలిండర్ పేరుతో పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు రాజీవ్ యువ వికాస్ అనే మరో అద్భుత పథకం తీసుకొచ్చిందని ఈ పథకం కింద స్వయం ఉపాధి పొందే అర్హులకు ఆన్లైన్ చేసుకునేందుకు ఏప్రిల్ 14 వరకు ప్రభుత్వం గడవు పొడిగించిందని ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం ఉందని అందువలన నిరుద్యోగ యువతీ యువకులకు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నీళ్లు నిధులు నియామకాలు అనేది ప్రభుత్వ లక్ష్యం అని దానికి అనుగుణంగా ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా ప్రభుత్వంలో భాగంగా చేపడుతున్న పేదలకు సన్న బియ్యం పంపిణీ పథకం గొప్ప కార్యక్రమం అని పేద ప్రజలు దొడ్డు బియ్యం తినలేక పోతున్నారని పేద ప్రజల కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని ప్రతి ఒక్క పేదవాడికి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. అనంతరం మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ మాట్లాడుతూ పేదలందరూ సంతోషంగా కడుపు నిండా తినాలనే సంకల్పంతో ప్రభుత్వ ఆశయ లక్ష్యం అని అన్నారు. ప్రతి పేదవాడికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు గడపగడపకు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్ , అడవిదేవులపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాలు నాయక్, అడవిదేవులపల్లి మండల కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు గోపగాని హనుమంతరావు, కాంగ్రెస్ నాయకులు బండి నరసింహారావు, బొడ్డుపల్లి నారాయణ, పిల్లి చిరంజీవి, మామిడి రామాంజనేయులు, పసుపులేటి శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు శీలం వీరాంజనేయులు, కలకొండ బిక్షం, పెద్దింటి రామ్మూర్తి, గొడుగు హనుమయ్య, కలకొండ హరీష్, అన్నబోయిన మల్లికార్జున్, ఇండ్ల నాగయ్య, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మండల ప్రజలు రేషన్ డీలర్లు, ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులపై లాఠీ చార్జ్ చేయడం అమానుషం

**టేకులపల్లి, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ( హెచ్సీయూ )భూములు అన్యక్రాంతమవ్వకుండా కాపాడుకోవడం కోసం ప్రయత్నిస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడం అమానుషమని,బడా కార్పొరేట్ శక్తులకు హెచ్ సి యు భూముల వేలం వెయ్యడాన్ని విరమించు కోవాలని, విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థుల మీద పెట్టిన కేసులు ఎత్తివేయాలని టేకులపల్లి మండల కేంద్రంలో ఈస్ట్ బొమ్మను బుధవారం దగ్ధం చేశారు. ఏపీఎంకె అంబేద్కర్ పూలే మార్క్స్ కాన్సిరాం ఆశయాల వేదిక రాష్ట్ర అధ్యక్షులు మెంతెన ప్రభాకర్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ ( టీపీఎఫ్ ) ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి యెట్టి ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మా భూములు మాకే సొంతమని నినదిస్తు తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్యక్రంతంవుతుంటే వ్యతిరేకంగా యూనివర్సిటీ విద్యార్థులు ఉద్యమాలు చేస్తుంటే పోలీసులతో వారిపై లాఠీలతో దాడి చేస్తూ, అక్రమ అరెస్ట్ లు చేసి, భయపెట్టిస్తూ ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇప్పటికైనా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు పరిరక్షించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తెలంగాణ ఉద్యమ తరహాలో తెలంగాణ రాష్ట్రంలో గల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసమై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, గ్రామాన ఉద్యమాలకు పిలిపునిస్తామని, ప్రభుత్వాన్ని గద్దె దించుతామని హెచ్చరించారు. ఇప్పటికైనా ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని అరెస్టు చేసిన విద్యార్థినీ, విద్యార్థులను విడుదల చేయాలని, వారిపై అక్రమంగా కేసులు బనాయించిన కేసులను వెనక్కి తీసుకోవాలి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (%ఎజఖ%)భూముల పరిరక్షణ కోసమై గ్రామస్థాయి నుండి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వరకు ఉద్యమాన్ని నిర్వహిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఈ కార్యక్రమం లో అరుణోదయ జిల్లా సహాయ కార్యదర్శి మెంతెన కొండలరావు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా నాయకులు బాణోత్ లాక్పతి, అంబేద్కర్ పూలే యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మేకల సతీష్, పుంజా రాఘవులు, కీసరి నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్. సి యూ భూములు, బయో డైవర్సిటీ జోలికి వెళ్తే ఖబర్దార్

❍ ఓ.యూ. ఉద్యమ నాయకులు మర్రి అనిల్ కుమార్.. ❍ ఇందిరా గాంధీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని దాదాపు 2000 ఎకరాలలో స్థాపించారు. ❍ 400 ఎకరాల స్థలాన్ని, జీవ వైవిధ్యాన్ని కాపాడాలి ❍ పోరాటం చేస్తున్న హెచ్. సి . యూ విద్యార్థులపై లాఠీ చార్జ్ ను తీవ్రంగా ఖండిస్తున్న



**మోత్కూర్ ఏప్రిల్ 3 /2025 (జనంసాక్షి)** ఓ. యూ ఉద్యమ నాయకులు మర్రి అనిల్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ 1975 సంవత్సరం లో సిక్స్ ఫార్ములా పథకం లో భాగంగా నాటి ప్రధాని ఇందిరా గాంధీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని దాదాపు 2000 ఎకరాలలో స్థాపించారు. నాటినుండి నేటి వరకు ఆ స్థలం కొంచం కొంచం తరుగుతూ వస్తుంది . ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకంగా 400 ఎకరాలను ప్రైవేట్ వ్యక్తులకు అంటగడుతుండు. హైదరాబాద్ కాంక్రీట్ జంగల్ లో అంతో ఇంతో మనుషులకు ప్రాణ వాయువు ఇచ్చే వృక్ష జాతిని అంతమొంది స్తున్నాడు. కోర్టుకు సెలవు రోజులలో ముప్పైకి పైగా జె . సి.బి.లను పెట్టి అటవీ ప్రాంతాన్ని చదును చేసి జీవ వైవిధ్య నాశనానికి కారణం ఐతుండు. అడ్డుగా వచ్చిన హెచ్.సి యూ విద్యార్థులను అరెస్ట్ చేయడం తగదు అన్నారు.. అంతకుముందు వికారాబాద్ ప్రాతం లో దామగుండం అటవీ ప్రాంతాన్ని 2000 ఎకరాలను నావి రాడార్ స్టేషన్ కు అప్పజెప్పి కోట్ల కొద్దీ వృక్షాల అంతానికి కారణం అయిండు . ముఖ్యమంత్రి పదవికి ముందు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన రేవంత్ రెడ్డి ప్రతుతం ఎక్కడ కాళీ భూములు కనిపిస్తే అక్కడ ప్రైవేట్ కు దారాధత్తం చేస్తుండు. ఆలీబాబా అరడజను దొంగల మాదిరిగా మంత్రులు కూడా ముఖ్యమంత్రి కి వత్తాసుపలికి ప్రకృతి నాశనానికి కారణం ఐతుండ్రు. ఇంకా ఇదే విధంగా ఖాళీ భూములను,అడవులను ఆగం చేస్తా అంటే మాత్రం అప్పు అయినా సరే ,ఇస్రో కాళ్ళు మొక్కైనా సరే రేవంత్ రెడ్డిని వేరే ఏదైనా గ్రాహం మీదకు పంపిస్తామని. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్చరించారు .

# ప్రజలకు మేలు చేకూర్చే గ్యారంటీలు కావా?

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాశ్రీశ్రీగంగిడి మనోహర్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం. ఏప్రిల్ 2 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం పేరుతో ఇచ్చిన 6 గ్యారెంటీలలో ఏ ఒక్కటి నెరవేర్చకపోవడంతో నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన దరఖాస్తుల సేకరణ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా%శ్రీశ్రీ% గంగిడి మనోహర్ రెడ్డి గారు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు ?2500/- రూపాయలు,వృద్ధులకు ఆసరా పింఛన్ ?4000/- రూపాయలు ఇస్తానని బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలను మోసం చేసాడని, ఆ యొక్క పథకాలను వెంటనే అమలు చేయాలని ఈరోజు మండల వ్యాప్తంగా అల్లందేవిచెర్వు, పుట్టపాక, మర్రిభావితండా గ్రామాలలో ప్రజల తరఫున భారతీయ జనతా పార్టీ దరఖాస్తులు స్వీకరిస్తున్నామని దానికి ప్రజల తరపునుండి అనూహ్య స్పందన ఉందని అల్లందేవిచెర్వు గ్రామ ప్రజలతో మనోహర్ రెడ్డి గారు అన్నారు ఈరోజు మేము తీసుకున్న దరఖాస్తులను ప్రజల తరపున మండల తహసీల్దార్ గారికి మరియు జిల్లా కలెక్టర్ గారికి భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ ఆధ్వర్యంలో అందజేయడం జరుగుతుందని ఆ రోజు ప్రతి గ్రామం నుండి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆయన అన్నారు బీజేపీ చేస్తున్న ఈ కార్యక్రమంలో ప్రజల నుండి అనూహ్య స్పందన వచ్చి, కాంగ్రెస్ పార్టీ మీద ప్రజాగ్రహం పెరుగుతుందని గ్రహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలకు మేలు చేకూర్చే ఈ కార్యక్రమం తీసుకున్న బిజెపి కార్యక్రమాలను నిలిపివేయాలని కుట్రకు పాల్పడుతున్నారని ఆయన దుయ్యబట్టారు, ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలలో అమలు కాని ఇతర అనేక పథకాలు రైతుల సమస్యలు నిరుద్యోగుల సమస్యలు విద్యార్థుల సమస్యల పట్ల భారతీయ జనతా పార్టీ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆయన అన్నారు వివిధ గ్రామాలలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, జక్కలి రాజు యాదవ్,భాస్కర నరసింహ గౌడ్,వంగరి రఘు,అల్లందేవిచెర్వు గ్రామ బూత్ అధ్యక్షులు సుర్వి సురేష్ గౌడ్, వంటల గణేష్ యాదవ్, గోధుమగడ్డ జంగారెడ్డి,నెల్లికంటి శ్రీశైలం నెల్లికంటి నర్సింహా,గజం భద్రయ్య,మెగావత్ చందర్, నాయకులు బండమీది కిరణ్,ఆత్కూరి రాములు,సూరపల్లి శివాజీ,సుర్వి లింగస్వామి గౌడ్,గోధుమగడ్డ వెంకట్ రెడ్డి,కొర్ర నరేందర్ నాయక్,ఈదుల కిరణ్,ముక్కర్ల లింగస్వామి, అంతటి శివశంకర్,నర్రి నర్సింహా, కోడూరు బీరప్ప,ఎలిమినేటి రాజేందర్ రెడ్డి,సుర్వి వినయ్ గౌడ్ మెగవత్ సంతోష్, మెగవత్ నాగరాజు, అన్యాలపు లింగస్వామి,ఎలిజాల శీను,గుండె మల్లేష్ యాదవ్,శివమని గౌడ్,బోడ శివ, మెగవత్ నాగరాజు, మెగవత్ భాస్కర్ ఆయా గ్రామాల ప్రజలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మితే పోరాటాలు తప్పవు

## పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్

**టేకులపల్లి, ఏప్రిల్ 2(జనంసాక్షి):** హైదరాబాదులోని విద్యార్థులకు ప్రయోగశాలైన సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకానికి పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై విద్యార్థుల పోరాటం తప్పదని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ అన్నారు. హైదరాబాదు నడిబోడ్డులో ఉన్న సెంటర్ యూనివర్సిటీలో 5000 మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారు.వీళ్ళు రాబోయే తరానికి కాబోయే భావి భారత పౌరులుగా ఎదగడం కోసం ఒక ప్రయోగశాలుగా నడుస్తున్న విద్యాలయా న్ని, అలాంటి విద్యాలయానికి ఆనాడు 2500 ఎకరాలు కేటాయిస్తే ఒక్కొక్క ప్రభుత్వం కొంత అమ్ముకుంటూ వస్తూ చివరికి 1800 ఎకరాలు మిగిలింది.ఈ 1800 ఎకరాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేసు గెలిచామని గొప్పలు చెప్పుకుంటూ ఇది విద్యార్థుల విజయం అంటూ విర్రవీగిన రేవంత్ రెడ్డి తెల్లారే భూములను కార్పోరేట్ శక్తులకు అమ్మకానికి పెట్టడం సిగ్గుచేటని వారు అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో చెట్లను నరికితే కేసులు పెడుతున్న ప్రభుత్వాలు పదివేలకు పైగా చెట్లు నరుకుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ఎందుకు కేసు నమోదు చేయదో కోర్టులు చెప్పాలని వారు ప్రశ్నించారు. విద్యార్థుల ప్రయోగశాలైనటు వంటి సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు మేధో సంపత్తి కలిగినటువంటి యూనివర్సిటీగా పేరు ఉన్నది. అలాంటి యూనివర్సిటీని విద్యార్థుల మేధస్సును తుంచి వేయడం కోసం వారికున్నటు వంటి ప్రకృతి వనం లాంటి చెట్లను భూములని కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పడం తీవ్రం అభ్యంతర మని వారన్నారు. భూముల అమ్మకాలను వ్యతిరే కిస్తూ పోరాటాలు చేస్తున్న విద్యార్థులపై అక్రమ కేసులు పెట్టి విద్యార్థినిలను జైల్లో పెట్టడం, లాఠీచార్జి చేయడం దుర్మార్గమని వారు అన్నారు. ఉద్యమాల కు నిలయమైన యూనివర్సిటీలు ఆ భూముల కోసం పోరాటం వారి చైతన్యానికి స్పష్టంగా అర్థం పడుతుందని వారు అన్నారు. దేశ రాజ్యాంగాన్ని కాపాడుతామని ప్రమాణాలు చేసిన పాలకులు, ప్రభుత్వాలు, న్యాయమూర్తులు విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే విద్యాలయాల భూములను అమ్ముతుంటే ఎందుకు నోరు మెదపడం లేదని వారు విమర్శించారు. తక్షణమే సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాని నిలిపివేయాలని, లేకపోతే ఉద్యమాలు ఆగవని ఆయన హెచ్చరించారు. అక్రమంగా విద్యార్థులపై కేసులు నమోదు చేసిన ప్రభుత్వాలు కేసుల్ని వెనక్కి తీసుకోవాలని, తిరిగి ఆ భూమిని విద్యాలయాలకు అప్పచెప్పాలని, ఆ భూములను విద్యాలయాల పేరుమీద రిజిస్ట్రేషన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రేపు జరిగే సెక్రటేరియట్ ముట్టడి కార్యక్ర మంను విజయవంతం చేయాలని కోరారు.



# 420 హామీలు మీవి అందుకనే ప్రజలు సాగనంపారు

○ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే

○ వెన్ను దన్నుగా యువకులకు రాజీవ్ యువ వికాస్ పథకం

**చంద్రుగొండ, ఏప్రిల్ 2( జనంసాక్షి):** 10 సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం 420 హామీలు అమలు చేయకపోవడంతోనే ప్రజలు సాగనంపారని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గత ప్రభుత్వ పాలనను విమర్శించారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల ముందుకు ధైర్యంగా వెళుతూ వారి ఆశీస్సులు అభిమానాన్ని పొందుతున్నామని ఆయన తెలిపారు. బుధవారం చంద్రుగొండ మండలంలో తిప్పనపల్లి చంద్రుగొండ గ్రామాలలో సన్నబియ్యం పథకాన్ని రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ తెలంగాణలో అమలు చేస్తూ యువకులకు వెన్నుదన్నుగా నిలిచేందుకు రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా అశ్వరావుపేట నియోజకవర్గంలో సుమారు 5000 మంది వరకు సబ్సిడీతో రుణం పొందే అవకాశం లభించిందన్నారు. ఈ పథకాన్ని ఈనెల 14 వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అదేశాలు జారీ చేసిందన్నారు. రాజీవ్ యువ వికాస పథకం 6000 కోట్ల రూపాయలు కేటాయించి ఐదు లక్షల మందికి లబ్ధి చేకూర్చాలని యోచన కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోవడంతో యువజనులకు మేలు చేస్తుందని ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వాన్ని గత పది సంవత్సరాల కాలంలో 420 హామీలు ఇచ్చి అమలు చేయకుండా ప్రభుత్వాన్ని సాగనంపిన ఇప్పుడు విమర్శలు చేయటం ఎంతవరకు సభవని ప్రశ్నించారు. పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన బెండాలపాడు పంచాయతీలో 307 ఇందిరమ్మ ఇళ్ళ శంకుస్థాపనలు జరిగి వడివడిగా నిర్మాణాలు జరుగుతున్నాయని ఇదంతా అభివృద్ధి కాదా అని బి ఆర్ ఎస్ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని ఎండగట్టారు. అనంతరం బండాలపాడు పంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని మరో 62 ఇందిరమ్మ ఇళ్ళకు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 26 చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఇటీవల చంద్రుగొండ మధుకూరు గ్రామాలలో ఎలుగుబంటి దాడికి గురైన వారికి ఫారెస్ట్ శాఖ ఆధ్వర్యంలో మంజూరైన చెప్పులను బాధిత లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఎంపీడీవో బయ్యారపు అశోక్, డిప్యూటీ తాసిల్దార్ ప్రసన్న, ఆర్ఐ అక్బర్ ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, భోజ్యానాయక్, నల్లమోతు వెంకటరమణ ,గుగులోతు బాబు ,పొన్నెబోయిన బిక్షమయ్య, బోర్ర సురేష్, సారేపల్లి శేఖర్, ఫజల్ భక్ష్, కేశ బోయిన నరసింహారావు, సయ్యద్ రసూల్, ధరావత్ రామారావు, లంక విజయలక్ష్మి ,బుంగ బాబు, సంక శంకర్, బడుగు శంకర్, కిరణ్ రెడ్డి, మెకానిక్ చారి, కాశి విశ్వనాధ్, కృష్ణవేణి, రుక్మిణి, వేముల కోటి, సయ్యద్ అన్వర్ ,రెడ్డి పోగు సురేష్, బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.









# కోతులు పట్టేందుకు ముందుకు వచ్చిన యువకుడు

## అభినందించిన ఎమ్మెల్యే జారే

**చంద్రుగొండ, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** చంద్రుగొండ మండల కేంద్రంలో ఇటీవల కోతుల దండు దాడిలో వృద్ధురాలు తీవ్రంగా గాయపడి ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం విధితమే. ఈ విషయంలో చంద్రుగొండకు చెందిన వెల్డర్ చోటు( సద్దాం హుస్సేన్) ఎలాగైనా కోతులను తరలించాలని తలంపుతో తానే స్వయంగా బోనులను తయారుచేసి పట్టేందుకు సిద్ధమయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న అశ్వరావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ చోటు ను కలుసుకొని అభినందించి అతనికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కోతులను జాగ్రత్తగా పట్టి అటవీ ప్రాంతంలో వదిలేయాలని సూచించారు. ఈ విషయంలో గ్రామస్తులను సైతం సహకారం అందిస్తామని తెలపడంతో యువకుడు చోటు మరింత ఉత్సాహంతో కోతులను పట్టినందుకు సంసిద్ధమయ్యాడు.

# ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన భీమా చెక్కు నామినీ కి అందజేత



**టేకులపల్లి, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** టేకులపల్లి ఎస్బిఐ బ్రాంచ్ పరిధిలో తడికెలపూడి గ్రామంలో మూతి లక్ష్మయ్య అనే రైతు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన భీమ చేయడంతో, నామిని అయిన ఆయన భార్య మూతి లక్ష్మికి రెండు లక్షల భీమ చెక్కును బుధవారం ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్, పే పాయింట్ జిల్లా మేనేజర్ కిషోర్ చేతుల మీదుగా అందజేశారు. పే పాయింట్ ఎస్బిఐ సి ఎస్ పి నిర్వాహకుడు మోకాళ్ళ సురేందర్ ఆగస్టు 2024 నెలలో మృతుడు మూతి లక్మయ్యకు పి ఎం జె జె బి వై భీమా పథకం గురించి వివరంగా చెప్పి భీమ చేయించారు. ఈ పథకాన్ని ఉపయోగించుకోవడం వలన ఆయన మరణానంతరం, భీమా లభించడంతో కుటుంబానికి ఆసరా అయినట్లు అయింది.ఇలాంటి ఉదాహరణలు మరెన్నో రోజు నిత్యం మన నిజజీవితంలో జరుగుతున్నాయి. కాబట్టి ఈ బీమా పథకాలను ఖాతాదారులకు వివరంగా తెలిపి 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాలు వరకు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా పథకాన్ని రూ.436/-, పి ఎం ఎస్ బి వై రూ. 20/- లాంటి ఇన్సూరెన్స్ పథకాలను ఉపయోగించు కోవాలని ఖాతాదారులకు ఎస్బిఐ మేనేజర్ సూచించారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని నిలిపివేయాలి: సిపిఎం మండల కమిటీ డిమాండ్

టేకులపల్లి, ఏప్రిల్ 2(జనంసాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని వెంటనే నిలిపివేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని గొప్పలు చెప్పారని, ఆచరణలో మాత్రం ఆరు గ్యారంటీలు అడ్రస్ లేకుండా పోయాయని అన్నారు. ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని యూనివర్సిటీ భూములు వేలం వేయడం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వం విద్యార్థులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కడుదుల వీరన్న,కుంజ రమేష్, పూనెం స్వామి,చంద్రశేఖర్, దొడ్డ సంపత్ కుమార్, బుగ్గ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.